# ★ భగ్నజీవి ★

రచన:

మల్లెల వెంకటసుబ్రమణ్య సత్యనారాయణ

ఆమె ఒకజవరాలు. అదిఒకసోఫా ఆతోటలో

సాయంసమయమున ఆమె ఆసోఫాకి ఆనుకుని కోకిలప్రణయగీతం గానంచేస్తూంటే ఆమెతన తీయనిగొంతుని ఆకోకిల మధురస్వరంతో కలిపి తనహృదయభావాలు వెల్లివిరిసేట్టుగా ఆకేగీతాన్ని పాడుతోంది. అకాంగ్రోత్త యౌవ్వనపుపోకడలు ఆమెకు మహదాశ్చర్యం కలిగింప జేస్తున్నాయి. తనకుసుమ కోమలమైన శరీరముతో ఆపద్మముఖి దేనికో తనభావపంక్తిని విచ్చలవిడిగా చరాచరమయిన శృంగార ప్రపంచంలోనికి వెదజల్లుతోంది.

అనిర్మానుష్యమయిన ఆతోటలో ఆమెభావగీతాల్ని ఆలాపిస్తోంది. ఆమె రమణ. ఆమెతండ్రి భానూజీ. భానూజీ శేఖర్‌బాబు అనే జమీందారు వద్ద ఒకచిన్న అధికారి. ఒకప్పుడు, భానూజీ, రమణ, కట్టగుడ్డ—తినతిండిలేక మలమల మాడిపోతూన్న సమయంలో వారికి ఆశ్రయమిచ్చిన ఒకఉత్తమ పురుషుడు శేఖర్‌బాబు, శేఖర్‌బాబు కొంతవరకూ స్వార్థపురుషుడే ఆమె యౌవనం చంద్రుణ్ణి ధిక్కరించే ఆమెకళ్ళు శేఖర్‌బాబుని ముగ్ధుణ్ణిచేసాయి అప్పటినుండి శేఖర్‌బాబు ఆమె పరిచయభాగ్యానికై ఎదురుచూస్తున్నాడు. అది శేఖర్‌బాబుమేడ. దానికి దక్షిణదిక్కుగా శేఖర్‌బాబు ఉద్యానవనం. అదివారువిహరించే వనం.

ఆఉద్యానవనంలోకి ఆదేసమయానికి శేఖర్‌బాబు విశ్రాంతికోసం వచ్చాడు శేఖర్‌బాబు ఆమె అపూర్వగాన మాధుర్యాన్ని ఎన్నడూ చవిచూడలేదు. ఆమెకుఅతి దూరంలోఉన్న శేఖర్‌బాబుకు గంధనపర్వతము మీదనుండి వచ్చే మలయమారుతాలు ప్రణయసందేశం అందించాయి. ఆమెపాటలో అంతమాధుర్యమా? అని శేఖర్‌బాబు విస్మయుడయ్యాడు ఆపాట వినుపించే దిక్కుకే మెల్లగా పొదలమాటున బయలుదేరాడు. ఆతడుకూడా నవయువకుడు. అతడుఅనతి కాలములోనే విద్యావంతుడుకూడా అయ్యాడు. అతనిభార్యసీత ఉత్తఅమాయికపుపిల్ల. రమణకు శేఖర్‌బాబు సతీమణి సీతకుస్నేహం సీత ఆదేసమయానికి రమణతో తానాతోటలోనికి వస్తానని అందుచేత రమణను కూడా రావల్సిందని చెప్పినకారణంచేత కోనేరు ఒడ్డునఉన్న ఆసోఫామీద కూర్చుని రమణఎదురు చూస్తోంది సీతకొరకు. శేఖర్‌బాబుఆమెకూర్చున్న సోఫావెనుదిరువచ్చి ఆమెసర్వాంగ లావణ్యాని చూచి మోహించాడు ఆమెపరధ్యానంగా ఉండి ఏదోచూస్తోంది-కోనేరులోకలువలవయిపు-వెనుకనుండిరెండుకోమలహస్తాలుఆమెకళ్ళుమూశాయి.

తెలిసిందిలే సీతా! నాకళ్ళుమూస్తే నిన్నేం చెప్పుకోలేననుకున్నావా? చాలుకాని ఇంతఆలస్యంగావచ్చావేం? పెండ్రాళ్ళే వస్తానన్నావు నీకోసం ఎదురుచూచిచూచి విసిగిపోయా ఇలా వచ్చిసోఫామీదకూర్చో మీభర్తగారి చిత్రం వ్రాసా చూద్దువుగాని నాచిత్రకళా నైపుణ్యం నాకేంబహుమానం చేస్తావో—చూస్తాగా అంది శేఖర్‌బాబుని రమణమ్మ చెయ్యపుచ్చుకునిముందుకు లాగుతూ

ఆ—ఎవరూ? శేఖర్‌బాబుగారా— నాచెయ్యి ఎందుకుపట్టుకున్నారు? ఆసలు నాకండ్లేల మూశారూ? మీరుకండ్లుమూసి గట్టిగా నొక్కుతుంటే మా సీతేమోనని ఊరుకున్నా అందికోపంగారమణ శేఖర్‌బాబుతో.

వెనుకనుండి మిమ్మల్ని చూచేసరికి మా సీత మీరేనని అభిప్రాయపడ్డా ఆమెతో సరిసంగా ఉన్నట్లే మీకండ్లూమూస్తాను అవునుకాని నాచేయి గట్టిగాపట్టి మీరు నన్నెందుకు ముందుకు లాగారూ?

నేను మిమల్ని సీతఅనుకున్నాఅంది రమణ.

నేనూ మిమ్మల్ని సీతఅనుకున్నాఅన్నాడు శేఖర్

అయితే ఎవరిదీ తప్పు కాదంటారు అంతేనా శేఖర్ బాబుగారూ?

అంతేనండి అసలుచెప్పవల్సింది మీతోమర్చిపోతున్నా మిమ్మల్ని చూస్తూంటే మీచిత్రకళకి నాజోహారు-మీరు నాచిత్రాన్నిలిఖించారు, సీతమ్మగారికిబదులు నేనేస్వయంగా సన్మానం చేయదలంచా కోరుకోండి-మీరు ఏదికావాలంటే అదే ఇస్తా. నాసర్వస్వం మీదే.

శేఖర్ బాబుగారూ— దారితప్పి మాట్లాడుతున్నారు మీ సర్వస్వం నాదేనంటున్నారు అదెల్లా మీఉద్దేశ్యంఏమిటి? అల్లా మాట్లాడుతున్నారు చెప్పండిఅంది రమణ

మేము మాతాతముత్తాతల నుండి చిత్రకారులను మన్నిచాం, ప్రేమించాం, గౌరవించాం, సర్వస్వం అర్పించాం మీరూ మాపూర్వీకులవలెనే మామన్ననలను పొందుతారని ఆసిస్తున్నాం మాకో భాగ్యం మీరులభింపజేస్తే మీకుమేము సదాకృతజ్ఞులం నేటికాలంలో కళఅంటేనేబహు తక్కువ అథవా మీలాంటి కళాశాస్త్రజ్ఞులు ఉన్నప్పటికీ మిమ్మల్ని పోషించి అనుభవించగలవారు బహు తక్కువ అసలు పోషించేవారే లేకుండాపోయారంటే నమ్మండి అన్నాడు శేఖర్

మీరు చెప్పిందియదార్థమే. మా మనోహర భావాల్ని వికసింపజేసే ప్రభువులేతక్కువ చిత్రకారులు కోరేదేముంది ప్రభూ? మీబోటి వారి అనుగ్రహంతప్ప ఆబలను— సుందరపురుషులు, యువకులు, రసికులు, మిముబోంట్లవారి చిత్రాలు వ్రాయటం నాకోరిక దయఉంచాలి మీచిత్రం చూపిస్తా కళ్ళు మిరుమిట్లు గొల్పుతాయేమో జాగ్రత్త ఇదిగోఅని ఆమె ఆపటాన్ని శేఖర్ బాబుకి యీయగా—

ఎంతఅందంగా ఉన్నాను నేనుఇంతఅందంగా ఉంటానని ఎప్పుడూ అనుకోలేదు నాకళ్ళు నిజంగా ఇంతఅందంగా ఉన్నాయా లేక మీనైపుణ్యం నాకండ్లలో ఇంతఅందం ప్రతిపాదించటం చూస్తేమీరు నాకండ్ల కెక్కువ ప్రాధాన్య మిచ్చినట్లుతోస్తోంది అవునా

మీచూపేగదా మాలాటివారికి కావల్సింది అంది రమణ దానికి శేఖర్ మరేప్రత్యుత్తరం యీయలేదు.

మానంవహించారేం? నేనేఅపచారం చేసాను? మీమనస్సుకు నొప్పికలుగే మాటలేమేనాఅన్నానా? క్షమించండి ఫలప్రాప్తి కావాలంటే పూర్వజన్మ సుకృతం కావాలి నేనుకన్నకలలని బూడిదబోసినపన్నీరే నేనెక్కడ? మీరెక్కడ. సెలవు దయచేయించండి.

మానానికి ఏముంది రమణమ్మగారూ. మీఅంతటి పిచ్చివారూ కంగారుమనుష్యులూ ఎవరన్నా ఉన్నారా? మీతలోచనలన్నీ బహిరంగ పర్చక లోన పెట్టుకుని కూర్చునిఉంటే ఏమవుతుంది మీహస్తనైపుణ్యంలో విశిష్టతను తిలకిస్తూంటే నాకు మీమీదప్రేమ జనిస్తోంది మీకింతవరకూ నాకొలువులో ఉద్యోగమే ఇచ్చానుకాని, ఇకమిమ్మల్ని ఇటనుండి నాహృదయాధి దేవతగా .

మీమాటలు తప్పుడుదారితొక్కనివ్వకండి వ్యభిచారిననుకొన్నారా? మానం అభిమానం స్త్రీకి ప్రధానం ఆస్త్రీధర్మాన్ని నేనుపాటిస్తా అదితెగనమ్ముకొని రమణమీవరంగసాని కానేరదు తెల్సుకోండి రమణ యొకమానవతి ఈమెయొక మధుర పుష్పం పుష్పపుష్పనూ మకరందంపానం చేద్దామనే ఉద్దేశ్యంతో వచ్చేతుమ్మెదని ఈపుష్పం నిరసిస్తుంది అందిరమణ.

అయితే మీమాటకడ్డొచ్చాను రమణమ్మగారు ఒకేపుష్పాన్ని తనమకరంద పానార్థం గ్రహించాలని ఉత్కంఠ జనించిందనుకోండి ఒకతుమ్మెదకి ఆపుష్పం అప్పుడు అంగీకరిస్తుందా అన్నాడు శేఖర్ బాబు

విస్సందేహంగా— ఎందుకు అంగీకరించదు? మరొకపుష్పంపై మనసుపోకుండా ఆపుష్పమాధుర్యాన్నే ఎల్లప్పుడూ ఆతుమ్మెద ఆస్వాదిస్తాను అంటేఆపుష్పం ఆతుమ్మెదకి స్వాగతం ఇస్తుంది.

నిజమేనా రమణమ్మగారూ.

గారూ; గారూ, అంటూ ఒక్కటే ఇదికదా నన్నుగారు అనకండి. చిన్నదాన్ని. నన్నుమీరు గారూ అని పిలవక్కర్లేదు. "రమణా" అని ముద్దుగా పిలుస్తే—వోయి—వస్తున్నా—ఉండండి అంటూ మన్నిస్తా మిమ్మల్ని హృదయ పూర్వకంగా. అంది రమణ.

ధన్యుణ్ణి. నవయౌవనము పొంగిపొరలే నీవోటి యువతిని ఈ ప్రసన్నుడు శేఖర్ యుగయుగాల మరువలేడు. నేను నీలో విలీనమయ్యాను అంటూ రమణ ఒడిలో వ్రాలాడు శేఖర్. వారలాకండ్లు మూలవిప్పి తిగ్గి ప్రకృతిని చూచేవరకు వారెవరో వారికే తెలియదు

అప్పటికే చాలా ప్రొద్దు గూకింది. ఇంటికి పోయి రమణ, భానూజీకి భోజనం వండిపెడితేనే కాని వేరు దిక్కులేదు రమణకు తండ్రి అంటే ఎంతో భయం. మమకారం కూడాను. తల్లిలేని పిల్ల ఆమెకు తండ్రియైనా, తల్లి అయినా భానూజీయే. రమణను భానూజీ అల్లారు ముద్దుగా పెంచుతున్నాడు. వారల్లా తోటలో నిశ్శబ్దంగా మానంగా, కూర్చున్నారు. రమణ త్వరపడి ఇంటికి పోవాలని జ్ఞాపకం రావటంచేత ఆమె శేఖర్ బాబును సెలవుకోరి, అతన్ని తిగ్గి అదేప్రదేశంలో ప్రతిదినము అదేసమయమునకు వస్తూండమని కోరి వెళ్ళిపోయింది. శేఖర్ బాబు ఆమెను కనచూపు మేరవరకూ రెప్పవేయకుండా చూచి చూచి, గృహోన్ముఖుడయ్యాడు. ఆనాడు శేఖర్ బాబు భార్య సీత చెప్పినట్లుగా రమణ కొరకు తోటలోనికి రాలేదు. ఆమె ఇంటివద్దనే ఉండిపోవటం, ఈ ప్రథమ ప్రణయ దంపతుల స్వేచ్ఛావిహారానికి తావునిచ్చింది

భానూజీ తానే స్వయంగా కుంపటిమీద బియ్యంవేసి వంటచేసి, భోజనానికి కూర్చోటానికి ఇంకా రమణ రాలేదేమా అని ఎదుర చూస్తూన్న సమయంలో గుండెలు కీచుపీచుమంటూ ఆమెలోనికి ప్రవేశించింది.

అమ్మా. రమణా, ఇంత ప్రొద్దు పోయేదాకా సీతమ్మగారితో పెత్తనం ఎందుకే అమ్మా. గొప్పవారిసహవాసం బీదవారికి విషతుల్యం. ఆమె తన పనికత్తెలు గృహకృత్యాలు నిర్వర్తించుకు పోతూంటే నాకేమని టింగు రంగా యని అలుపూ సొలుపూ లేకుండా కూర్చుంటుంది. మనకల్లాజరుగుతుందా? రమణా కొస్తంత పెంద్రాళ్ళే వస్తే నేను రికార్డు వ్రాసుకునే వాణ్ణి రా భోంచెయ్యి అని రమణను ఎప్పటివలెనే బుజ్జగించి లాలించి బువ్వతినిపించాడు కళ్ళన్నీ ఒక్క కూతురిమీదే పెట్టుకున్న భానూజీ.

భోజనాల అనంతరం ఆమె పనులన్నీ సవరించుకొని నాకు త్వరగా నిద్రవస్తోందినాన్నా-పడుకుంటా అంటూ ఆమె రికార్డు వ్రాసుకుంటూ కూర్చునే భానూజీతో చెప్పి మడత మంచంమీద నిద్రపోతోంది. అంతా నిశ్శబ్దం అర్థరాత్రి. ఆమె తన ప్రియునిగూర్చి కలలు కంటోంది. ప్రక్కకుర్చీలో భానూజీ రాత్రి రెండు గంటలయినా తన రికార్డుతోనే పడి కూర్చున్నాడు. ఆమె స్వప్నంలో ఆమె తన మధుమూర్తి శేఖర్ బాబు ఆ సోఫామీద ఆమెకోసం ఎదురు చూస్తూంటే ఇంతలోనే ఆమెకూడా వెళ్ళినట్లుగా,

"మనమెన్ని జన్మలెత్తినా ఈప్రశాంతప్రేమను విడనాడరాదు. నేను నిన్ను ఎన్నడూ మరువలేను. అని ప్రమాణంచెయ్యమని శేఖర్ బాబును రమణ కోరినట్లుగానూ, శేఖర్ బాబు ప్రమాణం చేయబోతూండే సమయంలో ఎవరో కొందరు శేఖర్ బాబు నోరు నొక్కి కట్టి ఎక్కడకో తీసుకుపోతున్నట్లు గా ఆమెకి కలవచ్చి దొంగలు దొంగలు... శేఖర్ బాబుని తీస్కుపోతున్నారు. వార్ని పట్టుకోండి- నా శేఖర్ బాబును విడిపించండి; మీకెంతేనా పుణ్యం ఉంటుంది- రక్షించండి_ ఆయన్నికట్టి కొడుతున్నారు. చూస్తూ

ఊరుకుంటారేం? అంటూ ఆమె పలుకరింప సాగింది ఆ స్వప్నంలో- ఆ పలువరింతలు భానూజీ బాగుగా విన్నాడు- ఆమె ప్రక్కకు వచ్చి నిలబడిచూస్తూ—అమ్మాయీ అని లేపాడు రమణిని-

ఆమె లేచి కండ్లువిప్పి భానూజీని చూచి దిగాలు పడిపోయింది_ ఏం నాన్నాఅని అడిగింది ఆమె.

ఆ...ఏమీలేదు! ఏదో పలవరిస్తున్నావని లేపాను, భయంలేదు పడుకోఅని అతడు ఆమెను జోకొట్టాడు- పలవరింతల పర్యవసానమేమో గట్టిగా తెల్సుకోనదల్చాడు భానూజీ- ఆమెవళ్లు జ్వరప్రకోపంచేత వేడిగా ఉంది! అది మన్మథ జ్వరంఅని భానూజీకి అర్థం కాకపోలేదు! రమణ తనరహస్యం తనతండ్రి ఎరుగడనే ఉద్దేశ్యంతో నే నిదురపోయింది తిరిగి_ భానూజీ ఆరాత్రి తన మంచంమీద పడుకుని విషయం అంతా ఆలోచిస్తూ పడుకున్నాడు. తెల్లవారింది. ఆనాడు భానూజీ మనలిక క్రొత్తగా కన్పడింది- రోజూ ఉన్నట్లుగా లేడతడు ఆవేళ అతని ఒడలు కొంత క్రోధా తిరక్తమయింది_ అంతవరకు అతడు కూతుర్ని విశేషంగా ప్రేమించాడు! కాని ఆమె ప్రవర్తన అతనికి బాగాలేదు రోష పూరితుడయ్యాడు. కూడు గుడ్డ ఇల్లులేని నిరుపేదకయినా మానం గౌరవం మర్యాద ప్రధానం! ప్రస్తుతానికి అతడు మానం వహించాడు-

అక్కడ సీతమ్మగారికి; ఇక్కడ భానూజీకి తీరిగాథేమో పూర్తిగా బోధపడలేదు- మరునాడు సీత, రమణను కల్సుకుంటే తనభర్త ప్రవర్తన ఏమైనా కొంత బోధపడుతుందేమోనని ఆమె భానూజీ ఇంటికివచ్చింది ఆనాడు ప్రొద్దున్న- రమణ ప్రొద్దున్నే జలకమాడి నూతన వస్త్రములు ధరించి గంధ అత్తరుల గుమగుమతో సీతమ్మను ఆహ్వానం చేసింది.

ఆ ప్రక్కగదిలోనే భానూజీ వ్రాసుకుంటున్నాడు. వారు ఆతర్వాత ఇలా సంభాషించారు.

ఏం నవ్వుతున్నావేం సీతా? అని ప్రశ్నించింది రమణ-

రమణమ్మగారు ఇంత సొగసుగా తయారయి గర్భాదానపు పెండ్లికూతురయిందేమా అని ఆలోచిస్తూంటే నవ్వువస్తోంది అంది సీత.

ఇద్దరు ఒకేసారి పొట్టలు పగిలేటంతనవ్వు నవ్వారు. అంత పరిహాసముగా వుందా సీతా? ఊరుకో—గర్భాదానపు పెండ్లి కూతురట! నా కన్నుల కంతటి భాగ్యమా? నేను అభాగ్యురాల్ని లేకుంటే సీతమ్మగారి కంటే అదనంగా శృంగార జీవితం గడిపేద్దాన్ని! నా యీఆనందం, చందం, మకరందం, మాధుర్యం, ఇవన్నీ ఊరికే సృష్టిలో లీనమయి పోవల్సిందేగా! దాన్ని ఆరగించే దాత ఎవరు?

అదా సీమమత- నీఅందాన్ని, చందాన్ని, మాధుర్యాన్ని అనుభవించగల ప్రియుడు కావాలన్నమాట! అట్లా చెప్పు- నీఅచ్చట ముచ్చట తీర్చే యువకుడు లభిస్తే నీ జీవితానికి అంతకన్న ఏలోటు లేదన్నమాట రమణా_ అప్పుడు సీతవలె నీ జీవితంకూడా బాగుంటుంది అంతేనా?

ఆఁ...అంతే! అని వారిరువురు నవ్వు మొదలెటి ఇల్లంతా గొడవచేశారు- అయితే వస్తావా రమణా అల్లాపోదాం అని సీతఅడగ్గా, రమణ బయలుదేరి సీతతోకూడా తోటలోనికి వెళ్లిపోయింది! భానూజీ ఇదంతా విన్నాడు- ఆమె భావాలన్నీ అర్థమయ్యాయి_ తనకలలో ఆమె రాత్రి శేఖర్‌బాబుపై చూపినఅనురాగం, దానికితోడు సీతమ్మగారితో ప్రణయ వాదం, తనకు మాత్రే చేస్తూన్నదంతా గుర్తిస్తున్నాడు భానూజీ. అమాయికపుపిల్ల సీతమ్మను శేఖర్‌బాబు చేసేమోసం భానూజీకి తనకూతురు రమణచేసే దుష్ప్రవర్తన ఇదంతా చూస్తుంటే భానూజీకి వళ్ళు ఒక్కసారిగా భగ్గుమంది_ సమయంకోసం నిరీక్షిస్తున్నాడు- హాలులో పచారుచేస్తున్నాడు. ఈ ఆలోచనలతో భానూజీ! రమణ గదిలోకి పోయి కుర్చీలో కూర్చున్నాడు. ఇంతలో కాగితపుచుట్ట ఒకటి ఆమెగది కిటికీ ద్వారంగుండా వచ్చిపడింది

త్వరగా బయటకుపోయి ఆవ్యక్తిని ఖూనీచేద్దామా అన్నంత కోపంవచ్చింది భానూజీకి కాని అది సమయంకాదని తోచింది! కొంచం శాంతం కల్గింది

భానూజీ ఆ ఉత్తరం ఇప్పి ఇల్లా చదివాడు.
పుష్పరాజమా —

నీకోమలమయిన రేకులతో తుమ్మెదని ఆహ్వానించావు గతదినము ఈతుమ్మెద మకరందాన్ని మత్తుగా పానంచేసింది నీరమణీయత నీయౌవన సామ్రాజ్యాధిపత్యము నాకుగై సేసినందుకు నేను తరతరములకు నీకు నేనుకృతజ్ఞుడనయి యుండెద ఎన్ని పుష్పాలు తమమాధుర్యాన్ని పుష్పప్రియులకు యీయక తమఅల్పజీవితాన్ని వృధాగా చేసుకొని వాడివత్తలై నేలబడి మట్టిలో కల్సిపోతున్నాయి- ఏఒక్కప్రాణినయినా అవిసుఖపెట్టగలిగాయా? నిన్న నాప్రాణంకంటె అధికంగా చూచుకొంటున్నాను నీతుమ్మెద మకరందపానార్థం పుష్పాన్ని నేడు ఆహ్వానిస్తోంది నీవుతప్పక రావాలి నీకోసమే నిరీక్షిస్తూ కూర్చుంటూ భానూజీలాంటి గౌరవనీయులకు ఈసంగతి తెలిస్తే మనమెంత లక్షాధికారులయినా మనగౌరవమర్యాదలు గుంటగల్పిఊరూరా చాటింపువేసి జీవచ్ఛవాలు చేయగల సమర్థుడు నీతండ్రి జాగ్రత్త సెలవు-

భానూజీ ఇదంతా చదివాడు శేఖర్ బాబుగొప్ప మర్యాదగల మనిషిఅని మంచివాడని అనుకున్నా ఇదా ఆయన మంచితనంఅంతా పరకూతుర్ని అల్లరి చేసి ధనమదాంధ కారంతో ఉన్న శేఖర్ నాచేతుల్లో చిక్కాడు ఎక్కడికి పోగలడు అనికోపంతో అతడు అల్లా పది నిముషాలు మౌనంగాకూర్చున్నాడు ఇంతలో రమణవచ్చింది.

నాన్నా అంటూ లోనికి వచ్చింది విపరీతభావాల్ని ప్రకటించే తనతండ్రి రుద్రావతారాన్ని తిలకించి చూచింది తనప్రేమనుగూర్చి ఏమయినా తెల్సిఉండాలిఅని ఆమె తలపోసింది.

ఇదిగో ప్రేమలేఖ తీసుకో రమణా నాచిట్టితల్లి అని విషప్రేమను ప్రకటిస్తూ భానూజీ ప్రేమలేఖను రమణకి అందించాడు ఆమె ఆవుత్తరం తీసుకొని చదివి చింపిపారవేసింది.

చింపటం ఎందుకే రమణా? రాత్రి నీపలవరింతలు మొదలుకొని ప్రేమలేఖలు వరకూ జర్గిన ఘట్టంఅంతా అర్థమయింది. ఈ చింపబడిన కాగితాలు నా అభిప్రాయాన్ని దృఢపరిచాయి. నీవు నీ పరివర్తన నీపవిత్ర జీవితం ఎంతవరకో నాకు తెలిసింది- భానూజీ కండ్లలో కారంగొట్టి ఎంతకాలమునుండి ప్రేమ ప్రసారం సాగిస్తున్నాదక? వివాహం చేసుకొన్న శేఖర్ బాబా? నీ ప్రియుడు- ఇటుతండ్రిని నీవు, అటుభార్యను ఆయన మోసం చేసి మీరు ఇరువురు గావించే దుష్కర ప్రేమకు మిమ్మల్ని క్షమించేది లేదు- నేడే మనస్వగ్రామానికి ప్రయాణం- బస్తీపోయి కాలుమీద కాలు వేసుకు ఖర్వ తిందామని పల్లెనుండి వస్తే నోట్లో మట్టిగొట్టుకున్నాం- మన ప్రయాణం అడ్డరాదు సాయంత్రం బండికే మనగ్రామం ప్రయాణం. సామానుఅంతా సర్దించుము! బండ్లువస్తాయి. ఆ శేఖర్ బాబుతో పదవి తిరస్కారం చేస్తున్నానని చెప్పివస్తా ఉండు-

నాన్నా! త్వరపడకండి. అని అరిచింది వెనుకనుండి రమణ- కాని అతడువినలేదు- ఆమెమనసు కృంగిపోయింది! ఆప్రశాంత ప్రేమలు గాఢంగా అల్లుకుంటూన్న ఆ సమయంలో శేఖర్ బాబుని వదిలి ఎల్లాపోనేను. శేఖరుబాబుని చూడకుండా ఒక నిముషం ఒక యుగంలాఉందే! అని ఆమె బెంగపెట్టుకుని కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది ప్రేమదేవతను ప్రార్థిస్తూ- ఏదేమునీకుదయరాదా? ఆ యువతిపై ఎచ్చటి నిర్మలప్రేమో అచట దేముడు అపకారం చేస్తాడు_ ఆమె వెంటనే తనకడసారి ప్రేమలేఖను అతనికి వ్రాసుకుంది— త్వరగా తండ్రి రాకపూర్వమే ఆలేఖను సోఫామీద పెట్టి వచ్చింది.

బండ్లు వచ్చాయి! సామాను వేసుకున్నాయి. రైలుకు వేళవుతోంది! కాని రమణ కనబడలేదు- రమణాగదివద్దకు వచ్చాడు; లోనతలుపులు వేసి ఉన్నాయి. బట కట్టుకుంటోంది అనుకున్నాడు, సాయంత్రం 5 గంటలయింది- శేఖరుబాబు తోటలోనికి వచ్చాడు. కాని ఆమెరాలేదు. అక్కడ ఒకఉత్తరం మాత్రం సోఫామీద కనుబడింది. తీసి ఇల్లా చదివాడు.

ప్రియమయిన శేఖర్ బాబూ

నేనుమీప్రేమనుపూర్తిగాపొందలేకపోయాను మిమ్మల్ని నేను అనుకున్నంతగా సుఖపెట్టలేకపోయాను కానిగతదినం నేను మీదర్శనభాగ్యంతోనే తృప్తిచెందవలసివచ్చింది సమాజం అనే తెర ఇరువురకు అడ్డువచ్చింది మనప్రేమఫలింపలేదు నేడునాపరిస్థితులను పుచ్చుకుని నేనునాజీవితం చాలించా నన్ను మీరెన్నడూ మరువకండి నామూటేగోజూ స్మరించండి అల్లాచేస్తానని నా ఉత్తరంఎదుట మీరుప్రమాణంచేస్తే నాఆత్మకు శాంతి నాకళేబరము మంటిలో కలిసినా నాఆత్మ మీలో అయిక్యమయింది జరిగినదానికివిచారపడక నాపైమీరుచూపినంత అనురాగము ప్రేమ మా అక్కగారు సీతమ్మగారి పయిన చూపి నాఆత్మను శాంతిపర్చండి

నాచనువుకు నాతండ్రి ఎంతమాత్రముబాధ్యుడు కాడు పోలీసువారు ఆయనపై ఎట్టినేరము మోపకుండా లేక యున్నారు ఇదినేనుమిమ్మల్ని కోరుతుదికోర్కె నాతండ్రిని రక్షించండి శేఖర్ బాబూ

ఈఉత్తరం శేఖర్ బాబుచూచి భానూజీ విగతజీవి రమణ ఇంటికి నిమిషమాత్రంలో వచ్చాడు ఆమెగది తలుపులు తీసిఉన్నాయి ఆమెమృతకళేబరము పయి శేఖర్ బాబు గోలుగోలున ఏడ్వసాగాడు, ఆ దమర జీవికి శాశ్వతమయిన స్వర్గంగల్గునని ఆశించాడు శేఖర్ బాబు ఆ భగనజీవి ముఖంపై తనముఖం పెట్టి విచారంగా.

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు 1

★

(ప్రచురణ : ప్రతి ఆదివారం)

| | | |
|---|---|---|
| సాలుచందా | ... | రు. 14/- |
| అర్ధసంవత్సర చందా | | రు. 7-8-0 |

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలుపవలెను లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరులు మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుచెట్టివీధి, జి.టి. మద్రాసు-1 కు పంపవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు